Q.P. Code : 10206

**Second Semester B.A./B.Sc./B.Com./B.B.A./B.H.M./B.C.A./ B.Sc. (FAD) Degree Examination, May/June 2019**

*(CBCS Scheme – Freshers and Repeaters)*

*(2014-15 onwards)*

**Language Telugu – II**

**CLASSICAL POETRY, PROSE AND GRAMMAR**

*Time : 3 Hours]* *[Max. Marks : 70*

*Instructions to Candidates : All questions are compulsory.*

I. ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానములు వ్రాయండి : **(10 × 1 = 10)**

1. భోగినీ దండకం కృతి కర్త

(a) శ్రీనాథుడు (b) పోతన

(c) ధూర్జటి (d) అల్లసాని పెద్దన

2. మార్కండేయ పురాణ ఆధారంగా వెలసిన ప్రబంధం

(a) పారిజాతపహరణం (b) ఆముక్తమాల్యద

(c) మను చరిత్ర (d) శ్రీ కాళహస్తి మాహాత్మ్యము

3. నత్కీరుని వృత్తాంతం ఏ గ్రంథంనుండి గ్రహింపబడింది?

(a) శ్రీ కాళహస్తి మాహాత్మ్యము (b) పాండురంగ మహాత్మ్యము

(c) వసు చరిత్ర (d) కళా పూర్ణోదయం

4. కంకంటి పాపరాజు కాలం

(a) 15వ శతాబ్దం (b) 18వ శతాబ్దం

(c) 16వ శతాబ్దం (d) 14వ శతాబ్దం

5. "కృష్ణ పక్షము" రచించినది

(a) శ్రీ శ్రీ (b) తిలక్

(c) కృష్ణశాస్త్రి (d) నండూరి

Scanned by CamScanner

Q.P. Code : 10206

6. ''సాహిత్య మత్తు జీవన కలె'' అనే కన్నడ వ్యాస సంపుటి రచయిత

(a) జి.వి. సుబ్రమణ్యం

(b) జి.యస్. మోహన్

(c) ఆర్వీయస్ సుందరం

(d) రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ

7. ''నన్నయ్య-చిన్నయ్యలు'' రచయిత

(a) క్రొత్త సత్యనారాయణ చౌదరి

(b) తుమ్మల సీతారామమూర్తి చౌదరి

(c) విశ్వనాథ సత్యనారాయణ

(d) మధునా పంతుల సత్యనారాయణ

8. ''రెడ్డి యోగము – ఆంధ్ర వాఙ్మయము'' వ్యాసం ఏ గ్రంథంలోనిది?

(a) రెడ్డి రాజ్యం

(b) కాకతీయ రాజ్యం

(c) మహమ్మదీయ రాజ్యం

(d) హిందూ రాజ్యం

9. త్యాగయ్య ఎవరి భక్తుడు?

(a) శివుడు

(b) బ్రహ్మ

(c) రాముడు

(d) కృష్ణుడు

10. త్యాగయ్యగారి తాతగారు

(a) గిరిరాజ బ్రహ్మం

(b) రామ బ్రహ్మం

(c) నాద బ్రహ్మం

(d) శివ బ్రహ్మం

II. ఈ క్రింది వానిలో **మూడింటికి** సందర్భసహిత వ్యాఖ్యలను వ్రాయండి : **(3 × 4 = 12)**

1. వాని నాత్మభవు నీశ్వరునే శరణంబు వేడెదన్

2. అలంకారం బో పదబంధమో రసమొ చక్కం జెప్పుడా తప్పనస్

3. నిమ గానల లోపల డించిరమ్మనెన్

4. ప్రదక్షిణం చేస్తే సంతానం కలుగుతుందట

5. రామా నీ పై తనకు ప్రేమ పోదు

Scanned by CamScanner

Q.P. Code : 10206

III. ఈ క్రింది ప్రశ్నలలో పద్య భాగమునుండి **ఒకదానికి** గద్య భాగమునుండి **ఒకదానికి** సమాధానములు వ్రాయండి : **(2 × 8 = 16)**

పద్య భాగము

1. శ్రీ మహావిష్ణువు గజేంద్రుని రక్షించిన విధం తెలపండి.

2. నత్కీరుని వృత్తాంతం తెలపండి.

గద్య భాగము

1. కృష్ణశాస్త్రి తెలిపిన రావి చెట్టు ప్రాముఖ్యత ఏమిటి?

2. త్యాగయ్యగారి భగవద్భక్తిని ప్రపంచించడి.

IV. ఈ క్రింది ప్రశ్నలలో పద్య భాగమునుండి **రెండింటికి** గద్య భాగమునుండి **రెండింటికి** సంక్షిప్తముగా సమాధానం వ్రాయండి : **(4 × 3 = 12)**

పద్య భాగము

1. ఇందీవరాక్షసుని శాప వృత్తాంతం వివరించండి.

2. సీతా వివశము తెలపండి.

3. నత్కీరున్ని శివుడు ఎందుకు శపించాడు?

గద్య భాగము

1. తెలుగు సాహిత్యానికి చిన్నయ సూరి సేవలను వివరించండి.

2. రెడ్డి రాజుల కాలంలో తెలుగు సాహిత్యం

3. త్యాగరాజు కీర్తనలలో రామభక్తిని తెలపండి.

Scanned by CamScanner

**Q.P. Code : 10206**

V. ఈ క్రింది పద్యములలో **ఒకదానికి** భావము వ్రాయండి : **(1 × 5 = 5)**

1. సిరికిం జెప్పడు శంఖ చక్ర యుగముం జేదోయి సంధింపడే
పరి వారంబును జీర దభ్రగపతిం బన్నింప డా కర్ణికాం
తర ధమ్మిల్లము జక్కనొత్తడు వివాద ప్రోత్థిత శ్రీకు చో
పరి చేలాంచలమైన వీడడు గజ ప్రాణావనోత్సాహి యై

2. ఈ రాజన్యుని మీదనే గవిత సాహిత్య స్ఫుర న్మాధురీ
చారు ప్రౌఢిని జెప్పి పంప విని మాత్సర్యంబు వాటించి న
త్కీరుండూరకె తప్పు పట్టెనట యేది లక్షణంబో యలం
కారంబో పదబంధమో రసమొ చక్కం జెప్పుడా తప్పనన్

VI. (a) ఈ క్రింది వానిలో **మూడింటికి** వ్యాకరణ కార్యములు వ్రాయండి : **(3 × 3 = 9)**

1. జనాపాలము
2. యోగీంద్రుడు
3. శాపమిచ్చె
4. ఇవ్విధంబు
5. రుద్రుండతని

(b) ఈ క్రింది పద్య పాదమునకు గణ విభజన చేసి యతిని గుర్తించి అది ఏ పద్య పాదమో తెలపండి :

అలవైకుంఠపురంబులో నగరిలో నామూల సౌధంబు దా **(1 × 3 = 3)**

(c) ఈ క్రింది పద్యమునందలి అలంకారమును వివరించునది : **(1 × 3 = 3)**

అడిగెదనని కడువడి జను
వడిగిన దనుమగుడ నుడువునని నడయుడుగున్
వెడ వెడ సిడి ముడి తడ బడ
నడు గిడు నడు గిడుదు జడిమ నడుగిడు నెడలన్

---

Scanned by CamScanner